# శాపగ్రస్తుడు



[తంజావూరి తెలుగు పెద్దల పిచ్చాపాటి నుండి ఎన్నుకొన్న ఇతివృత్తం.]

**"తంజపురిలో** ఇది చూడవలసిన తుది మంటపం.' పదుగురుచేరి నాలుగు మాటలు చెప్పు కొనే కూడళ్ళు నాకు తెలిసినంతవరకు ఇక లేవు. మిగిలిన పనేమిటో అమ్మా కూతుళ్ళు తేల్చండి.''

**స్త్రీ పురుషులు ఇద్దరిలోనూ ప్రేమ ఒక్క విధంగా ఉండదు. సాఫల్యంతో పురుషుని ప్రేమ కొడిగట్టే ప్రమాదం ఉంది స్త్రీకి అలా కాదు. సాఫల్యంతో ప్రేమ కొత్త చివుళ్ళు తొడుగుతుంది. కొత్త ఆశలు పెంచుకొంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ ప్రేమ స్వరూపమే మారిపోతుంది. ఈ భేదమే కనుక లేకపోతే ఇంతటి సృష్టి సంభవమై ఉండేది కాదు.**

ఉసూరుమంటూ నిరాశ ప్రకటించాడు బసవేశ్వరుడు.

నాగమణికి అసలిటువంటి శూన్యాన్ని గురించి పరిశోధించడమే నెగటు. స్వప్నంలో స్వర్గం కని పిస్తే ఏ మార్గాన దాన్ని చేరుకోవడం? మసక చీకట్లో, గుడ్డి వెన్నెల్లో ఒకటి రెండుసార్లు కంటబడి దాటిపోయిన వాడికొరకు లోకాన్ని గాలించడమా? వయసుపుట్టి మనసు చెదిరినంత మాత్రాన పెనవేసుకొన్న మాకుతో మట్టి పాలైన లతలాగా కొట్టుమిట్టాడడం దేనికి? చిరుగాలి తరగలు తిమ్మిరించిన సెత్తాని మాధురుల కొరకేపాటి తాపత్రయ పడుతున్నది పుష్పవలి?

కొరకొరలాడిన మనసు కూతురుమీద విరుచుకు పడింది. తన మాట వింటే, ఇంటి పట్టుమంటే, ఇటు చూడమన్నా చూచే దా లోటు? జాగీర్దార్లు, జమీందార్లు, శ్రోత్రియ కర్తలు జోడు గుర్రాల బండ్లపై వచ్చేసి స్వర్ణాన్ని వర్షించి వెళ్ళేవాళ్ళు. నాగమణి మేడ లేకుంటే విడుదూరుకు కళేముంది? దారి తప్పిన సిపాయి కూడా ఆ వూరికి చేరివుండేవాడు కాదేమో! విచ్చలు వచ్చిన రాచ పెద్దలు మెచ్చ నీలవేణి అభినయించి, హాయిని పంచి, అపరంజిపుచ్చుకొనేది; పట్టు చీరతో, పైడి తొడుపుతో పాత దొరలను పరామర్శించి, కొత్తవారికి స్వాగత వచనాలు పలికేది నాగమణి; వచ్చినవారిని వచ్చిన చోట కూర్చో బెట్టి తమలపాకుల చిలక అందించేవాడు బసవేశ్వరుడు. అంతటి విలాసానికి తిలోదకాలిచ్చి తంజావూరి వీధుల్లో తిరుగాడవలసి వచ్చినందుకు రుసరుస లాడింది నాగమణి.

అలవాటును గిరాటువేయలేక నాగమణి కోపతాపాలకు వంత పాడాడు బసవేశ్వరుడు. "ఎవరు చేస్తే పని వాళ్ళది. నా మాటలు కాస్త మొరటే ననుకో, అయినా తప్పదు. జీర్ణించిన వ్యవస్థను పెకలించ చూడడం తెలివితక్కువతన మనిపించుకొంటుంది. పదిమంది కొరకే మన ఆటాపాటాను. ఏ ఒక్కడికో చిక్కిపోయినట్లు మన మను క్షోభింపజేసికోవడానికి కళారాధకుల్లో నీవే ఉదాహరణ. రేపటికి పక్షం రోజులు ఇల్లూ వాకిలీ వదిలి. ఇంతవరకూ చాలు; ఇక ఇంటి ముఖం పడితే బ్రతికిపోతాం."

నాగమణి, బసవేశ్వరుడు తమ ఇరవయ్యేళ్ళ సాహచర్యంలో మాటకు మాట ఎదురు వేసెరుగరు. వారి మనస్తత్వాలు కొట్టిన పిండి నీలవేణికి. తనను ఎరగా చూపి మణిమయ భూషణాదులు రాసులు పొయ్యాలని తల్లి ఊహ. శరీరం చిక్కిపోకముందే బొక్కసం నింపుకుంటే వార్ధక్యంలో ఏ యిక్కట్లూ ఉండదని బసవేశ్వరుని తపన.

"మీరన్నది నే కాదంటానా, అమ్మా? కాని, మాచినవాడు సర్వాంగసుందరుడైన ఓ సామంత రాజు. ఏమి కోరినా మీరకుండా తెచ్చిపోయగలవాడు. పరిగెరుకుంటుంటే బ్రతుకులు అరిగిపోతాయి దప్ప ఒరిగే దేమంత ఎక్కువ? ఒడలు కుప్పించి పోతే మన గడప తొక్కేవా రెంతమంది? దీపం ఉండగానే యిల్లు చక్కదిద్దుకోమని మీరే చెప్పారు. ఆ మాట దాటి అరవీసం పొగపాటు నేనేమీ చేయడం లేదు."

కీలెరిగి వాత బెట్టింది. ముమ్మూర్తులా తన బుద్ధి ప్రతిబింబించినదని ఉబ్బిపోయింది నాగమణి. 'ఇదా సంగతి! పిల్ల పిచ్చి దేమీ కా'దని సంబరపడ్డాడు బసవేశ్వరుడు.

ముగ్గురూ అనుకొన్న ప్రకారం వర్తకి చూడామణి ఇంట్లో బస చేశారు. నృత్య మందిరాలు, గాన సభలు, కవితా వ్యాసంగపు కూడళ్ళు, మల్ల యుద్ధ ప్రదర్శనలు, ఉత్సవాలు, ఊరేగింపులు నిత్యమూ ఒళ్ళంతా కళ్ళు చేసికొని చూస్తున్నారు. కాని, మనసిచ్చిన మానిసి, అనుకొన్న ఆకారము ఎక్కడా పొడసూపలేదు. తంజనగరమో, కాదో మరి? కాకుంటే ఈ ప్రాంతమేనని బుకాయించే ఉండివుంటాడా? తాను రాచబిడ్డడట. అబద్ధమాడటానికి అభిజాత్య మంగీకరిస్తుందా?

పురవీధులు తిరిగి తిరిగి విసిగి వేసారి పొయ్యారు ముగ్గురూను. ఆ రోజు పూర్ణిమ. రాచనగరులో నృత్య ప్రదర్శనలు ఉన్నాయి. కళారాధకుల్లో తనకు తానే సాటి అనిపించుకొన్నాడు విజయరాఘవ నాయకుడు. ఆ మహారాజు సమక్షంలో జరిగే సభకు తాను ప్రేమించిన మూర్తి రాకుండా ఉండడ మెట్లు? తుదిగా ఇది చూచి, కనిపించకపోతే విరమించుకుపోదా మను కొన్నారు నాగమణి బసవేశ్వరులు. తప్పదన్నట్లు తల ఊపింది నీలవేణి.

ఇందిరా మందిర ప్రాగ్భాగములోని నృత్య మందిరంలో పేరెన్నికగన్న వర్తకీమణులందరూ ప్రతి పూర్ణిమనాడూ ప్రదర్శనలిస్తారు. చూడామణి కూడా ఆ రోజు భరత నాట్యాన్ని ప్రదర్శిస్తుంది.

"నీవూ నాట్యకత్తెవేనే, పిల్లా! ఆ ఆహార్యంలోనే నన్ననుసరించరాదూ? లలితకళల కాలవాలమైన తంజావూరి సంస్థానంలో, కళా తపస్వి విజయరాఘవ నాయక ప్రభువుల సన్నిధానంలో ఒకసారి గజ్జెకట్టిన భాగ్యం పొందుదువు గాని."

చూడామణి విన్నపం చిన్నదానికి రుచించలేదు. "మనసు పరవళ్ళు తొక్కితేనే గదా, అక్కా, కాలి గజ్జెల్లో రవం వినిపించేది? ఉత్తరాయన ప్రారంభంలోనే ఆ మనసు పోగొట్టుకొన్నాను. మనిషిని ఆడవచ్చునుకో—మార్దవం, మాధుర్యం వర్షించనక్కర్లేదా? తెలిసినదానికి దీని స్వారస్యం నే చెప్పవలసిన పనేముంది? సాహసించానేమో విషయ వివరణలో, క్షమించక్కా."

ఆవలిస్తే ప్రేవులు లెక్కించే దిట్ట చూడామణి. ఆకళింపు చేసికొన్నది. ప్రవృత్తివలన వచ్చిన ఆభిజాత్యమే కాని, జన్మతః వేరై ఉండవచ్చు. పైడిని త్రోసిపుచ్చి ప్రణయవాంతనారాధించడం ఈవృత్తిలో ఎందరికి చేతనయింది? "ఆజ్ఞానులు సైతం ఆడి పాడాలనుకొనే సంస్థానమిమ్మి ఇది. పందెంవేసి కూర్చున్నా నీ పాద సూరుకోదు. ఆ వాతావరణ మట్టిది. పోనీ, రాచనగరులో నీ రాయుడు కనిపించే దనుకో, ఆనందంలో ఆడేద్దామనుకొంటే ఆహార్యమైనా కావాలా?"

ప్రవేశ సౌలభ్యంతోపాటు నృత్య వేదికనుండి సభనంతా గాలించవచ్చునుకొంది నీలవేణి.

వేదికమీద వేషధారులు సిద్ధమయ్యారు. రాజు రావడమే తరువాయి ఉపక్రమణకు. నీలవేణి గోధుమవన్నె కంచి పట్టులో నటరాజుకు నీరాజనాలిచ్చే గిరిజలాగా భాసించింది. చిన్నదాని సోయగం, శృంగారం చూచి చూడామణికే మతి భ్రమించింది. జరీ తెరలమాటున చేరి ఒళ్ళంతా కళ్ళు కాగా సభనంతా గాలించింది. మంత్రులు, పండిత ప్రవరులు, కవులు, గాయకులు మొదలగు స్త్రీ పురుష జనసందోహంతో కళకళ్ళాడింది సభ. త్రుటికాలం మహేంద్ర సభే మనసులో మెదలింది.

"అక్కా, స్త్రీలు కూడా ఇంత లెక్కలో వస్తుంటారా? మరి, ఆ పండితవరుసలో ప్రథమ స్థానంలోని వా రెవరు?" చూపులు మరల్చకుండానే చూడామణిని ప్రశ్నించింది నీలవేణి.

"ఆమె పేరే రంగాజమ్మ. చక్కని గాయకురాలు. అంతకుమించి పండితురాలు కూడానట. ఈ పర్యధారి ప్రారంభంలోనే ప్రభువులవారు పది క్రోసుల దూరానవున్న పల్లెనుండి తెచ్చి ఇక్కడే ఉంచారు. ఆమె రాకముందు ప్రభువులకా పల్లె పట్టు తంజావూరు. తొలిజామున నగరు విడిచిన పంచకళ్యాణి తుదిజామునే తిరిగి వచ్చేది."

"అంటే?"

"అంటే? అంతే."

ముభావంగా తోచిన భావానికి నవ్వుకున్నా రిద్దరూ.

వందిమాగధులు స్తోత్రాలు చేశారు; రాజుల రాకను సూచిస్తూ. వేదిక వంటివున్న నెయ్యి దివ్వెలు ఒక్కసారిగా వెలిగాయి. పాలనురుగువంటి

**మన్నెపల్లి నారాయణరావు**

**మెక్లీన్స్ టూత్‌పేస్ట్ యొక్క తాజాయైన, ఆశ్చర్యకరమైన రుచి అది యీ క్రింది విధముగా పనిచేస్తోందనుటకు నిదర్శనము !**

**శుభ్రపరుస్తుంది** — పళ్లమీది పసుపుపచ్చని పొరను తీసివేస్తుంది

**తెల్లగాచేస్తుంది** — పళ్లను ఎక్కువ తెల్లగా చేస్తుంది

**రక్షణకలిగిస్తుంది** — క్రుళ్లేలా చేసే సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. మీ నోటిని సువాసనతో శుభ్రముగా ఉంచుతుంది.




**మెక్లీన్స్ - మెరిసే తెల్లని పళ్లకు**

MTP/1/P/1/65 TL


# శాపగ్రస్తుడు

చంద్రిక చలువరాళ్ళపై పరావర్తించింది.

భద్రగజావతరణము చేశారు రాజశేఖరులు విజయరాఘవ నాయకులు. అజానుబాహువు; స్ఫురద్రూపి. ప్రభుతకు నమోవాకాలర్పించింది ప్రజ.

కలకలం పలచబడగానే నృత్య వేదికమీద తెర తొలగిపోయింది. ప్రార్థన నృత్యం కాగానే పేరణి, భరత నాట్యాది ప్రదర్శనలు కన్నుల పండువుగా చేశారు పేరెన్నికగన్న నర్తకీమణులు. తన ప్రదర్శన పూర్తికాగానే చెక్కిలిమీది చెమట బిందువులను చెరగుతో ఒత్తుకుంటూ, సభికుల కరతాళధ్వనులకు సంతోషం ప్రకటిస్తూ లోపలికి వచ్చింది చూడామణి. ఆశ్చర్యం!

నీలవేణి మరింతగా ఉక్కిరి బిక్కిరై పోతున్నది! గుండెలను పట్టి కుదిపే ఆనందపు తరగలు! చెక్కిళ్ళపై చెంగు చెంగున దూకి చెదిరిపోతున్న ఆనందాశ్రువులు! నఖశిఖ పర్యంతం నిలకడలేని నాట్య భంగిమ! తనువు జలదరింపుకు కాలి గజ్జె చేసే కందిరీగ ధ్వని!

"అక్కా! నీ ఋణ మెలా తీర్చుకోను?" కౌగిలించుకొని కృతజ్ఞత ప్రకటించింది.

"ఇప్పుడేమైపోయిం దమ్మా?"

"ఏమో అయిపోలే దక్కా! విసిగి వేసారి తర్వాత పిలిచి కనిపించింది చెప్పింది. నీ వాక్కు నిక్కువమే అయింది. నా రాజు ఈ రోజే వీక్షించాడు. మనిషిని స్పృశించి, మనసును వలగొని, పిలిచినా ఇన్నాళ్ళు పలుకని ప్రభువు అదుగో నక్కా! చూడు, చుక్కల గూటిలో చిక్కిన చందమామవలె, నారాజు చలువరాతి సభా మంటపంలో సభికులమధ్య ఎలా కొలువు తీరినాడో!"

"అయ్యయ్యో! అమ్మా! వారే విజయరాఘవ నాయకులు! తంజావూరి మహా రాజులు!"

"ఆ రాజే రేరాజు సమక్షంలో, ఓ పున్నమి పూట తొలిజామునుండి తుది జామువరకు సహ్యా జానదీ ఇసుక మేటలపై ఆడించి, పాడించి, లాలించి పాలించే రక్కా! కాని, వీరే వారని నా కప్పుడు తెలియదు."

అరత్రుటి ఆలోచన చేసింది చూడామణి. భావన తోచినట్లుంది, వెంటనే రంగంమీదికి నీలవేణిని బలవంతంగా లాగి, పరదా తొలగించి పరిచయ వాక్యాలు పలికింది.

"మహా ప్రభువులకు అభివాదములు! పండిత ప్రవరులకు నమోవాకములు! ఈ సుందరి పేరు—మయూరి. పేరెన్నికగన్న నర్తకి. ఆసేతు హిమాచలం పర్యటించి, ప్రతి రాజాస్థానంలో తన నృత్యభంగిమలు చూపి, కళాతపస్వుల మన్ననలు పొందాలనే జీవితాశయం ఆమెది. ఆ సందర్భంలో మన నగరుకు విచ్చేయగా, సమ

యం కూడా పూర్ణమై కాగా, నేడే తన అనుమతితో ఆడి పాడాలని ఆమె అభిమతము. చిత్తగింపుడు."

తొలగిపోయింది చూడామణి. అర్థమవగతమై తల వంకించి — రాగాలాపనచేసి గజ్జె కదలించింది నీలవేణి. క్రీగంటి చూపును రంగాజమ్మ మీద నుండి మరలించుకొన్నాడు రాజు. ఆ చూపు తన వైపు రాగా, అభివాద మాచరించి, అనతి పొంది, అనేక నృత్య ఘట్టాలు ఆడి, అభినయించి సభికులను మంత్రముగ్ధులుగా చేసింది. వేదిక అంతా తానై ఉత్తరదేశపు జానపద నాట్యాన్ని నీలవేణి చేసినప్పుడు రంగాజమ్మ బొమ ముడివేసి మూతి ముడుచుకొనేవరకు కరతాళధ్వనులు చేస్తూనే ఉన్నారు విజయరాఘవ నాయకులు.

మరునాడు బహుళ పాడ్యమి, శుక్రవారం. మేడ పైభాగంలో పిట్టగోడ నీడలో ముఖమల్ తివాసీపై కూర్చొని ముచ్చటించుకొంటున్నారు. విప్పిన కురులు వేళ్ళతో చిక్కు తీసుకుంటూ ఊకొడుతూ ఉంది నీలవేణి. రంగు రంగుల పూలను ఏరి కూరుస్తూ రాజుమీద మోజు కూర్చే కథలు కావలసినన్ని చెప్పుకుపోతూంది చూడామణి. రాజుగారికి రాచ కార్యాలకంటే రాణులతోటి ముచ్చట్లే నచ్చుతాయని, తాను నచ్చి తంజపురికి తెచ్చి పోషిస్తున్న ప్రియురాళ్ళలో రంగాజమ్మ వరికొత్తదని, నిజం చెప్పాలంటే తొమ్మిది సంవత్సరాల క్రితం తనకూ అట్టి రాజ స్వాగతమే కలుగగా తంజావూరు వచ్చానని చెప్పింది.

ఇంతలో కాళిభట్టు వచ్చాడనే వార్త రాగా ఇద్దరూ క్రిందకు దిగివచ్చారు. భట్టుగారు కూర్చున్న చోటికి చరచరా వెళ్ళిపోయింది చూడామణి. వర్తమానాలు తనకు కొత్తగాదు. ఎప్పుడు ఏ రూపంలో ఆ వర్తమానాలు వస్తాయో కూడా చూడామణి ముందుగా తెలుసు. క్రితం రాత్రి తన పాచిక పారిన దనుకొంది. "మరేమి అనుకోకుంటే...." నసిగాడు కాళిభట్టు.

"మహా రాజావట్ల 'మరేమో అనుకోవడం' మానేసి ఎంత కాలమైందో మీకు మాత్రం తెలియదా, భట్టుగారూ?"

నిజమే! చూడామణి వంపు సొంపులు, హొయలు, ఒయ్యారం, ఆటా పాటా విని మనసునిండి రప్పించుకొన్నారు రాజుగారు. వచ్చిన రెండేళ్ళు మహారాణిగా సేవ లందుకొన్నది చూడామణి. రోజులు దొర్లి, మోజులు వాడి, రాజుగారి మక్కువ మెల్లమెల్లగా సన్నగిలిపోయింది. చామనచాయ, సొగకళ్ళు, నవ్వితే చెక్కిళ్ళపై చేరే చిన్న చొట్ట, పొడగరి—చూడామణి. ఆమె నాసికను సంపెంగ మొగ్గతో పోలుస్తూ రాజు ఒకసారి ఆటవుగా ఒక ఆట వెలదిని కూడా వినిపించి మురిపించాడు. పున్నమినాడు ప్రార్థన గీతల తర్వాత చూడామణిదే మొదటి నృత్యం.

ఆ రోజులకు ఈ రోజులకు ఎంతో తేడా. అందచందాలు తంజావూరుకు తండోపతండాలుగా రావడం, రాజుగారు విని, కని, వారిని కటాక్షించడం పరిపాటైపోయింది. ఫలితంగా చూడామణి నర్తకిగా మిగిలిపోయింది. పలుమార్లు తన స్వగ్రామమైన ముద్దాల సంస్థానంనుండి పిలుపు వచ్చింది గాని తాను వెళ్ళలేదు. తంజావూరే తన ఊరై, నృత్యమే జీవితకృత్యమై ఉండిపోవాలని ఆకాంక్షించింది.

కాళిభట్టు రాక తనకు కొత్తేమీ కాదు. ఏ నర్తకి గాని, గాయకురాలు గాని, కవయిత్రిగాని చూడామణి ఇంట్లో వున్నదని తెలిస్తే కాళిభట్టు దర్శనం తప్పదనే చెప్పాలి. రాజు మాటగా 'రాక'నో 'రమ్మ'మనో తెలిపి పోతుంటా డాయన. ఆత్మక్షోభ వినా ఆడ్డు చెప్పలేని స్థితి.

"భట్టుగారూ, కారణం తెలుసుకోండి! కాని అమ్మాయి పరిస్థితి వేరు. తానీ రోజే వెళ్ళిపోవాలంటున్నది. ఒకవేళ, రాజుగారి విషయం ఇప్పుడు వివరించానను కో, ఏమంటుందో! పైగా నన్ను గూర్చి ఏమని అభిప్రాయపడుతుందో! ఎక్కువ చొరవ ఈ విషయంలో తీసుకోలేకపోతున్నందుకు క్షమించమని చెప్పండి."

తోచని స్థితి గోచరించింది కాళిభట్టులో. నిజానికి నిష్ఠూరానికి చిన్నబుచ్చుకోవడం గాని, సందేశానికి సందేహం వెలిబుచ్చడంగాని ఎప్పుడూ చేసి ఎరుగడు చూడామణి. బహుశా, కొత్త నర్తకి మయూరి పరిస్థితి వేరేనేమో! ఊహించి తలపంకించాడు కాళిభట్టు.

నిశ్శబ్దాన్ని కలతపరిచింది చూడామణి. "పోనీ, మీ తొక్కిసలాట దేనికి, భట్టుగారూ? ఒక మాట అడిగే వస్తాను, కూర్చొని ఉండండి" జీరాడే పైటకొంగును కుడి భుజంపై విసురుకొంటూ వెళ్ళిపోయింది.

కొంచెం కుదుటపడింది కాళిభట్టు మనసు. ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడో లేదో చూడామణి రానే వచ్చింది. ముఖం వికసితం కావడం విజయానికి సూచనగా భావించాడు. నిల్చొని పలకరించిపోగా తానే కూర్చోమని సంజ్ఞ చేశాడు.

చెప్పసాగింది చూడామణి : "మహారాజుమీద తనకూ మనసు ఉన్నదట. నిన్నే పున్నమిరాత్రి మూడవ జాము ముగిసేటప్పుడు నవ్యాజా వడి పైకరవ్యాలపైనైతే తన కభ్యంతర మేమీ లేదట. ఆ మాట విని మరో మాటగా నేనేమీ చెప్పలేకపోయ్యాను."

సమాధానమే విజయంగా మోసుకుపోతున్న కాళిభట్టును చూచి ముగపాడి 'మోజు', 'బేల'తనాలపై చిరునవ్వుతో వ్యాఖ్యానించింది చూడామణి. తీరదనుకొని పరితపిస్తున్న కోరికలకు ఆయువు చేకూరిందని మురిసిపోయింది నీలవేణి. పున్నమిదాకా గడువు పెట్టకపోతేనే బావుండు ననిపించింది. వయసులో ఉరకలు వేస్తున్న తప రాజు మనసు లేరాజు యుక్తవయస్కు డయ్యేవరకు ఓపగలదా? ముప్పది రోజుల ఎదురు తెన్నులకు ఎంతటి ఓర్పు కావాలి? ఈ గడువు తాను విడుతూరుకు వెళ్ళవలసిన గండం తాత్కాలికంగా


# డాక్టర్ వృత్తి చేయండి !



ఇంటో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస నుంచి హోమియోపతిలో మూడు, అత్యున్నతమైన డిగ్రీలు M.D.H., M.Sc. (Homoeo) Gold Medalist, పొందండి. పేరు, డబ్బు గడించండి. ఉచిత పాస్పెక్టసుకొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE,
(W.A.P.) P.B. 89, Jullundur City.




3 వ భాగం

## వంటలు పిండివంటలు

కొత్తగా వెలువడింది. 312 పేజీల పుస్తకం. వెల రు.3.00 లు మాత్రమే. మాలతీచందూర్‌గారి ఇతరపుస్తకాలు : వంటలు పిండివంటలు 1 భాగం రు. 3—00, 2 భాగం రు. 2—00, అందాలు, అలంకారాలు రు. 2—50. అల్లికలు, కుట్లు రు. 7—50. మహిళలకు మధుర జీవనం రు. 2—50. పోస్టేజి అదనం.

**కమలా పబ్లికేషన్స్.**
చోడవరపు దేవరాజుగారి స్ట్రీట్,
గవర్నరుపేట, విజయవాడ—2.





నైనా తప్పించినదని కూడా నీలవేణి సంత సించింది. నాయక ప్రభువే అమ్మె వమ్మెవవాడని తెలిసి, కూతురుకు తన పోకడలనే ఆపాదించి అహర్నిశమూ కీర్తించసాగింది నాగమణి. ఈ వరసలు చివరిదాకా జరిగేటట్లు చూచి కొండను ఒరిగించాలని బసవేశ్వరుని నిర్ణయం. కాని, మన సులు తపన పడినంత త్వరగా రోజులు దొర్లడం లేదు.

దాదాపు పది రోజులు ప్రతి సమాధానంలేదు. నీలవేణి కన్నులు కాయలు కాచాయి; రాచవీధిలో కాళిభట్టు రాకకొరకు చూచి చూచి. మరి రెండు రోజులు గడిచిన తర్వాత త్రయోదశినాడు కాళి భట్టు శుభవార్తను మోసుకొన్నాడు.

''ప్రభువులు సమ్మతించారు. కాని సహ్యజ వద్దకు వెళ్ళుటకు నగరం వెలుపలనుండి నన తోటే ప్రయాణించవలసివద౦ వారి. ఆదేశం. పౌర్ణమినాడు నేనేవచ్చి మయూరిని ప్రభువుల వద్దకు తీసుకుపోతాను.''

సమ్మతమైంది: రాజాగారి సమాధానంమీద ఎటువంటి వ్యాఖ్యలు లేకపోవుటతో రోజులు ప్రశాంతంగా గడిచాయి. చుక్కల రేనికొరకు చక్కనైన కలువభామ తనువును, తావిని మీదు పెట్టి ఉంచింది. కృష్ణపక్షం దాటగానే శుక్ల పక్షపు చంద్రమామ అంచెలంచెలుగా పెరిగి పెద్దవా డయ్యాడు. ఆ రోజు, ఎదురుచూచిన పౌర్ణమి. మల్లెతావుల సహారాలో కాళిభట్టు వెంట వడివడి నడిచి నగరం వెలుపల బ్రహ్మ మర్రివద్దకు వచ్చింది నీలవేణి. వీళ్ళ రాకను గమనించి అశ్వావరోహించాడు విజయరాఘవ నాయ కుడు. అల్లంత దూరంలో ఆగిపోయాడు కాళి భట్టు. దాపు కొచ్చిన నీలవేణిని అందుకొని అవలీలగా గుర్రంపై కూర్చోపెట్టుకున్నాడు రాజు. కళ్ళెం పట్టుకున్న బాహువులమధ్య ఇమిడి పోయి, వేగపు కుదుపులకు విజయరాఘవుని గుండెలపై చోటుజేసుకుంది నీలవేణి.

నదీ తీరాన దిగగానే మెచ్చిన చోటుకు నడిచి, వల్లెవాటును ఇసుకమేటపై పరిచింది. ప్రభువు ఒకవైపు ఆసీనుడయ్యాక చనువుగా దగ్గరై సరసన కూర్చుంది. చంద్రికను చూస్తూ, చేతిని స్పృశిస్తూ, వెచ్చగా నిశ్వసిస్తూ అన్నాడు రాజు:

''మయూరీ! నీ దే ఊరు? కాలిగజ్జె సవ్వడికి పెజ్జాల నాకట్టుకొనే నేర్పు నెంత చిరుత ప్రాయం లోనే సంపాదించుకొన్నావు! సకల కళలూ విరాజిల్లే మా తంజావూరిలోనే ఉండిపోరాదా? నీకు కావలసిన....''

''ప్రభూ! సమాధానా లక్కర్లేదా? ఇన్నా ఒక త్రుటికాలం మాటాడనివ్వరా?''

''పెదవి కదుపకున్నా నీ సోయగం మాటాడి నట్లే ఉన్నది, మయూరీ! చంద్రకళలు నీ చెక్కి ళ్ళపై పులిమినట్లున్నది, ఆ నీటిపాయలో ఒకసారి తొంగి చూడు.''

''చంద్రుడుకు మీరే అభిముఖులు. మీ మోముపై పరావర్తించి నావైపు సాగివస్తున్నది చంద్రిక.''

''మయూరీ....'' ఏకాంతంలోని ఒంటరితనం ప్రభువుకు దుర్భరమై నీలవేణిని తన వక్షః స్థలంలో దాచుకున్నాడు. కోరినదే అయినప్పటికీ మితిమీరినట్లు తోచి నయంగా తప్పుకొన్నది నీలవేణి. అనేక మడిగిన తర్వాతే ఏకమవుదామన్న తలంపు. ప్రభువు చేతిలోని జలతారు జడకుచ్చులు ఎదమీది పట్టు పయ్యెద, పక్కల చెదరిపడిన జాజిరేకులు అలాగే ఉన్నాయి. కళ్ళలోని మత్తు, చలిగాలిని మింగేసి చిరుగడ్డంపై పొటమరించిన ఒకటి రెండు చెమట బిందువులు ప్రభు విక మాట్లాడలేడని సవాలు చేశాయి. నీలవేణి సమ యాన్ని దాటిపోనివ్వలేదు.

''నా కెన్నో ఆశలుండేవి, ప్రభూ! కాని కొంత కాలంక్రితం అన్నీ కాదని ఒక్కదాన్ని మాత్రం జీవితాశయంగా మిగుల్చుకున్నాను. మీరు మన్నిస్తే ఈ జన్మకిక కోరదగిన కోరికలంటూ ఉండనే ఉండవు.''

తిన్నెపై మేను వాల్చబోతున్న ప్రభువు శిరాన్ని తన ఊరువుపై తాపుకొని, బంగారు తీగలతో స్పృశించినట్లు కొనగోటితో మీస కట్టుపై నిమురసాగింది.

''ఏమిటది?'' హాందాగా వేసిన ప్రశ్నలోనే 'సరే' నన్న సమాధానం వినిపించింది నీలవేణికి. వేచి, దాచి, కాలాన్ని హరించడం యుక్తమనిపించ లేదు. ఫలిత మేదైనా ప్రయత్నం ఉండాలని తల పోసింది. అసలు విషయాన్నే తెలిసిన రహస్యంగా నివేదించసాగింది :

''నన్ను గుర్తించలేదా, ప్రభూ? నిత్యమూ ఈ సహ్యజలో స్నానానికని ఆఖరి జామున వచ్చే దాన్ని. ఒక రోజు మీరు ఈ ఏటి నీటి పాయలో దిగువన దోసిలితో నీరు తీసికొనబోతుండగా, నేను స్నానమాడిన నీరు మీరు తాక కూడదనే ఉద్దేశ్యంతో మీరు వెళ్ళేవరకు ఇసుకమేటపై తొలగి నిలుచున్నాను. ఏమని తలపోశారో, వ్రేలి ఉంగరం నావైపు విసిరి తిరిగి పోయ్యారు. నాటికి సరిగా పౌర్ణమి రోజున అదే సన్నివేశం మిమ్ములను నా దగ్గరకు రప్పించింది. రాజాగారి నోటి వెంట 'మోజు పడ్డా' నన్నమాట నాలో అనుకోకుండా విశేష ప్రభావాన్ని కలిగించింది. కన్నెపిల్లను, చిన్నదాన్ని, కవ్వించి మరునాటి పున్నమిని నావెంతే గడిపారు. జ్ఞాపకం రాలేదా, ప్రభూ?''

ప్రభువుకు తొలి మాటలోనే అర్థమైంది. ఈ నదీ ప్రాంత మన్నప్పుడే ఏర్పడిన అనుమానం స్థిరమైంది. పువ్వు పువ్వుకూ తిరిగే తుమ్మెదకు విషయ వివరణ, సందర్భ సన్నివేశాలు లేకుండా రంగులు, తావులు గుర్తులా? రాజు ఏ రోజైనా వెన్నెట్లో నీలవేణి మోముపైని నీడలు చూచి భ్రమించాడే కాని ఆమెమీది పరామర్శ తన కనవ సరం. తాను కన్నెపిల్లనని, ఉన్నత గుణాలు కల దని, చిన్న తాడైనా మెళ్ళోవేసి తన్ను చేపట్టమని 'నిన్ను చూచినప్పుడే నా కన్ను బెదిరింది. ఉన్న ఊరుకు తీసుకపోతే నీ నీడనే మమతా'నని, ఎన్నో సమాధానం రాని ప్రశ్నలు నీలవేణి వేసినా ప్రభువు ఒక్క మాటతో తన ఆధిక్యాన్ని నిరూపించు కున్నాడు. 'నేను సామంత రాజును; నీ కోర్కె తీరుస్తాను; నన్ను విశ్వసించు!' ఈ పాడి మాటలే తన స్వామి ఒరిగించిన వరాలుగా నేటికీ ఒడిలో దాచుకుంది.



మైసూరు మహారాజా సౌధం ఫోటో—'భరద్వాజ' (మద్రాసు)

''నీ పేరు.....నీ.....ల....వే...ణి....!? ''

ఎప్పుడు, ఏ స్థితిలో తన పేరు చెప్పిందో కూడ గుర్తులేదు ప్రభువుకు.

''అవును, ప్రభూ! ఆనాటినుండి మీకొరకు వెదుకుతూనే ఉన్నాను. కాని మీరు తంజావూరి ప్రభువులని తెలిసివుంటే మూడు మాసాల క్రితమే నా స్వామిని చేరివుండేదాన్ని.''

తడిసిన కను కొలకులు పార్లి పారకుండా పయ్యె దతో ఒత్తుకుంది. రాజుకు ఆ రాత్రి రక్తికి బదులు రసాభాసమే కలిగింది. ప్రశాంతతపోయి ముఖంమీద ఆనే కాలోచనలకు ప్రతిగా బొమ ముడి నిలచింది. నీలవేణిని నెమ్మదిగానే వామ హస్తంతో దూరంచేసి లేచాడు. ప్రభువుల ఉద్యుక్తత ఆమెలో అలజడి కలిగించింది. రాజు చేజారిపోతే తన బ్రతుకే రోతగా పరిణమిస్తుంది. ఆమెలోని ఆవేశాన్ని గ్రహించి, రెండడుగులు వేసిన ప్రభువు నిలిచి, తిరిగి చూడకుండానే చెప్ప దలచినది చెప్పివేశాడు :

''అన్యాయం న్యాయమనడం నా అభిమతం

ఇంకా పొడుగు ఎదగండి



మా నూతన వ్యాయామాలు ఆహార నియామాల క్రమం అనుసరించి ఇతోధికమైన ఆరోగ్యం కూడా చేకూర్చుకోండి. స్త్రీ పురుషుల ఉభయులకూ అనుకూలమైనది. వివరములు ఉచితంగా పొందవచ్చును.

TOTAL HEALTH FOR ALL
283, Azad Market (A.P.V.)
Delhi-6.

విశిష్టతతో కూడిన ప్రత్యేకత
శ్రేష్ఠమైన రకము
ఆహ్లాదకరమైన పరిమళముగల
పద్మిని ప్రోడక్ట్సు కెమికల్ ధూప్‌వత్తులను కాయిల్సులను (ఊదువత్తులు) వాడండి




తయారుచేయువారు:
పద్మిని ప్రోడక్ట్సు
208, క్యావలరీ రోడ్
బెంగుళూరు-1 (ఇండియా)

గుంటూరు, వరంగల్, ఖమ్మంమెట్టు, కృష్ణ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్సు గౌ ఏజన్సీస్,
మార్కెట్ ఏరియా, తెనాలి.

# శాపగ్రస్తుడు

కాదు. వేశ్యలు కోరే భోగభాగ్యాలు నీకూ సమకూర్చటానికి నా కభ్యంతరం ఉండదు. కాని, రాజవంశం వేశ్యను రాణిని చేయలేదు. నేను సాహసించినా, యువరాజులు కాగల యుక్త వయస్కులు కుమారులు నా వయస్సుకు కొలత బద్దలు....."

"వివాహం లేకుండా చూడామణిలాంటి వాళ్ళ స్థితికి నన్నూ తీసుకురావాలనే మీ ఉద్దేశ్యమా, ప్రభూ? నేను వేశ్యనుకాను. ఉత్తమ కుల సంజాతను; నిర్మలను. పెంపకానికి జన్మకు ముడివేయకండి. ఈ వయస్సులో మాత్రం మీరు రంగాజమ్మను చేరదీయలేదా? అలాగే నన్నూ పోషిస్తానంటారు. కాని, నా జీవితం ఇప్పుడే ప్రారంభమైంది. నాకు ప్రతి రోజూ పున్నమి గాని సంవత్సరాని కో పౌర్ణమిని చూడడం నేను చేయలేను."

ప్రభువు నవ్విన నవ్వడి వినిపించింది. తల పంకించాడు. మెల్లగా తలతిప్పి ఓరగా చూస్తూ అన్నాడు : "రంగాజమ్మ రాణులకు రాణి. నాకీ లోకంలో శాంతి, శక్తి, రక్తి, ముక్తి. మనసు వారించినా నేను నివారింపబడనేమో గాని, ఆమె అర్థిస్తే మరెచ్చటికీ అడుగైనా వేయను."

నిండు ధృతితో వచ్చిన సమాధానానికి నివ్వెరపోయింది నీలవేణి. ధన మాన ప్రాణాలు కామాంధతకు బలి అవుతాయనడం నిజమే ననిపించింది. మరో మాట చెప్పకుండానే, తన విన్నప మాలకించకుండానే అశ్వం దగ్గరకు నడచాడు రాజా. కళ్ళెం సవరించి, రమ్మని నీలవేణికి సంజ్ఞ చేశాడు. పరిచిన వల్లెవాటును మరిచి, జారిన పయ్యెదను సవరించుకుంటూ, ఇసుకలో కూరుకుపోతున్న పాదాలు వెలికిదీసి ఊడ్చుకొని, సూటిగా కళ్ళ వంక చూడలేక తల వంచుకొని, అడుగులు వేయడం ఆలస్యమైతే ఆగ్రహానికి గురి కావలసి వస్తుందనుకుంటూ శక్తికొద్ది ఆ నాలుగడుగులూ నడిచింది అశక్తురాలు నీలవేణి.

విజయరాఘవుని పంచకళ్యాణి నదీ ప్రాంతాన్ని పాండ్యదేశం పొయ్యే బాటను దాటి ఉరకలు వేస్తూ వస్తున్నది ఊరివైపు. వేగానికి ఊగాడే వాలుజడనుండి తునిగిన బొండుమల్లెలు రాజు మోముపై బంతులాడాయి. నీలవేణి మృదువైన ఎడమ భుజంపై రాజుగారి చిరుగడ్డం తిష్ఠ వేసింది. ఆయన నిశ్వసించిన వేడిగాడ్పులు క్రొత్త చెలికాని మత్తెక్కిన గుసగుసలై ఆమె ఎడమ చెవికి తీయటి విందు చేశాయి. గుర్రపు దౌడువ ందగించింది. మామిడికొమ్మపై కప్పెముంచి నీలవేణిని పొదివి పట్టుకొని బాహువులపై పరుచుకున్నాడు రాజు. రెండడుగులు దూరమై మామిళ్ళ మాటున మరుగు పడ్డాడు.

సిగ్గు పడ్డాడేమో చందమామ వెనక్కుతగ్గి వెలవెలబోతూ కర్మసాక్షి రాకలోని మర్మ మెరిగించాడు. గుర్రం సకిలించింది. జన సంచారం ప్రారంభమైందని గ్రహించిన రాజు తొట్రుపాటుతో మామిడి గున్నదగ్గరకు విసురుగావచ్చి అశ్వాన్నధిరోహించి నగరంవైపు సాగిపొయ్యాడు.

మిగిలిపోయింది నీలవేణి. చంద్రుడు దస్తమించాడేమో కలువ వాడిపోయింది. పూరెక్కంలోని గడుసుతనం, పుష్పకేశాలలోని పడుచుతనం ఘనిగిపొయ్యాయి. తావి చెదరి, తేనె ఇంగిరి, మోవి వాడి కలువ సొంపు వెల వెలబోయింది. అర్ధక్రోసు నడిచి నగరం చేరుకుంది నీలవేణి. ఆ స్థితిలో అమ్మని చూడాలని చిన్ననాటనుండి ఉవ్విళ్ళూరుతున్న అమ్మకు చెప్పలేని సంతోషం కలిగింది. రాజుగారి రంభకు ఆ రోజు మహారాణి సేవలు లభించాయి.

ఒక్క చూడామణి దక్క మరెవ్వరికీ గత రాత్రి కథా కథనం జరిగిన తీరులో తెలియదు. ఎంత ఆలోచించినా భావి కర్తవ్యం బోధపడడంలేదు. ఒక నిర్ణయంలో నీలవేణితో ఏకీభవించింది చూడామణి. రాజు తనను వివాహమాడడు; ఉంపుడుకత్తెగా ఉన్నప్పటికీ రంగాజమ్మ దాసుడికి తనను గూర్చిన బెంగ ఉండదు; అటువంటి జీవితం తనకు దుర్భరం. ఇంకేమీ పాలుపోలేదు. కొన్ని రోజులు వేచిచూచి తన మార్గ మేదో తిన్నగా తానే ఎన్నుకోవాలని గట్టిగా తలపోసింది నీలవేణి. ఈ లోగుట్టు నాగమణి, బసవేశ్వరులకు నిషిద్ధం. ప్రభువులు విజయరాఘవ నాయకులు కావున తమ రొట్టె విరిగి నేతిలో పడినదని సంబరపడ్డారు వాళ్ళిద్దరూ.

రాజు రంగాజమ్మ పంచకు నిలువైపోయాడన్న వార్త నీలవేణికి కడుపులో దేవినట్లయింది. తనను వంచించిన విజయరాఘవుని శిక్షించాలన్నంతవరకు కోపము, శోకము ఐకమత్యం వహించాయి. ఏ మాటా చెప్పకుండా, నమ్మినవాళ్ళను వమ్ముచేసి, భూపతినన్న ధీమాతో, అహంభావంతో, రాచమర్యాదలు మరిచి ఓ పసిదాని ఇంట అహర్నిశమూ పడివుండడానికి సిగ్గు వేయలేదా రాజుకని విసవిస లాడింది మనసు. తనను చేపట్టమన్నప్పుడు రంగంలోకి దుమికిన 'వయస్సు', 'వంశము' రంగాజమ్మ పక్షాన వెన్నువూని లెక్కయ్యాయో ఎంత తర్కించినా బోధ పడలేదు. ధన ధాన్యాదులు తవ్వి నెత్తి కెత్తుతానని 'రాజతీవి' చేసిన గర్జన పసలేనిదై పోయినదేమా అని నివ్వెరపోయింది. వెల్లువాటు కాని పొల్లు మాటలు ప్రభువులు నైతం పల్కిస్తారు కాబోలనుకుంది. తల్లి ఆశించిన కలిమి, తా నూహించిన కళ్యాణం అలభ్యాలయ్యాయి. లోకంమీద తన అంచనా సరియైనది కాదనిపించింది. పట్టపురాణిని చిన్న చూపు చూచి, చిన్న రాణిని కాదని, చూచిన చుక్కను చవిమూడ సాగిన రాజుకు తనొక్కతే ఉండాలనుకోవడం వెర్రి కాదా అని కూడ ఆలోచించింది. కాని, ఈ రాజే ఆనాడు తనకు దాపురించాడని తెలిసివుంటే బ్రతుకుమీద భావి నిర్ణయ మెలా ఉండేదో!

(సశేషం)

# శాపగ్రస్తుడు

## మన్నేపల్లి నారాయణరావు

### జరిగిన కథ

**సహ్యజా నదీ తీరంలో తనను ఆడించి పాడించి లాలించిన స్వామిని వెదుక్కుంటూ తంజావూరు చేరింది నీలవేణి. వారే విజయరాఘవ నాయకు లని తెలుసుకొంది. తిరిగి రాజుతో సహ్యజా నదీ తీరం చేరింది. నీలవేణిని వివాహమాడడం పొసగదని చెప్పి రాజు వెళ్ళిపోయాడు.**

(క్రిందటి సంచిక తరువాయి)

సభలో సత్యం విడమరిచి గద్దెనెక్కిన పెద్దకు గట్టిగా బుద్ధి చెప్పించాలనుకొంది. పక్షం రోజులు గడిచాయి. ఒకనాడు కాళిభట్లు ఎకాయెకిన చూడామణి భవనానికి వచ్చాడు. తిరుమలరాయ కోనేటికి తూర్పు దిశలో ఒక భవంతి నీలవేణికి ఏర్పాటు చేశారని, నాటినుండే ఆమెకు అన్ని సదుపాయాలకు వీలు కలిగించునట్లు చూడబడిన దని, వెంటనే అక్కటికి వెళ్ళవలసినదిగా ప్రభువుల ఆదేశమని చెప్పి ప్రతి సమాధానం అక్కర్లేనట్లు చరచరా వెళ్ళిపొయ్యాడు. ఇది వింతలలో వింతగా తోచింది నీలవేణికి. చెక్కిలి నొక్కుకుని చిత్తరువైపోయింది చూడామణి. కడుపులోని సంతోషం నవ్వై కూర్చుంది నాగమణికి. నాలుగు చేతులా పోగు చేద్దామనుకొన్న బసవేశ్వరునికీ నత్త నడక రుచించక చప్పరించాడు. 'చూద్దాంలే. ప్రొద్దేమీ పోలేదుగా' అని తలవంకించి కొత్త ఇంటికి వచ్చి చేరింది నీలవేణి. గాలి, వెలుతురు కతిపయ ద్వారంలో బందోబస్తు చేయబడ్డాయా అన్నట్లున్న ఆ యింటిని చూడగనే తన ఒంటి మీద రాజు కప్పుడే ఇచ్చ తప్పలేదు గదా అని అనుమానించింది. తాను స్వర్గానికి నిచ్చెన వేసుకుంటే దానిని నరకం తనలోకి గుంజేసుకున్నట్లుంది.

గట్టునపడ్డ చేపలాగా విలవిల్లాడ సాగింది. విజయరాఘవుడు కనిపించి నాటికి రెండు పక్షాలు. మరలా పూర్ణిమనాడు వస్తాడేమోనని ఆశ పడ్డది. కాని, తమ చక్రవర్తికి కప్పం కట్టకుండా స్వతంత్రం పొందాలనే ఆకాంక్ష వెలిబుచ్చుతూ వెంజి నాయకులతో రహస్య మంతనాలు సాగించటానికి నగరం విడిచివెళ్ళాడు రాజు. ఆ పున్నమికి జరిగే నాట్యోత్సవాలను మహారాణి తిలకిస్తుందని తెలిసి, రాజుగారి ఆగడాలు పూసగుచ్చినట్లు చెప్పివెయ్యాలని ఆరాట పడింది. మహారాణి ముఖవర్చస్సు, ఆకర్షణశక్తి తనను సమయ భంగం చేయువద్దని హెచ్చరించాయి. మహారాణి నిండు కుండ. అయినా ఆమె గుండెల్లో అగ్ని పర్వతాలున్నాయన్న నిజాన్ని పసిగట్టడం ఏ స్త్రీకి కన్న తరం గాదు. దేవిడీ ఒక పంజరం; దేవేరి ధర్మానికి కట్టుబడ్డ ఒక చిలుక! రాణివాసంలోని రహస్య మిది. ఈ కొండంత కథను ఇంతింతగానే చెప్పి ఒప్పించింది చూడామణి.

"సంసారం చేయాలన్న ఉద్దేశ్యమైతే సామాన్యుడితోనే అది సాగుతుంది. అభిమానం దెబ్బ తినకుండా, మమత చిగుళ్ళ దశలోనే వాడిపోకుండా, ఒకే పరుగుతో చెట్టా పట్టా లేసుకొని జీవిత గమ్యం చేరాలనుకున్న ఆశవానికి రాజుపల్లకీలు తాను తవ్వుకున్న గోతులు. రాణులందరూ రాజుగారి హృదయరాణులని నీ భ్రమ. అదొక బందిఖానా. మలి సాన్పుకు నోచుకోనివారు కూడ అష్టమహిషుల్లో కొందరు ఉన్నారు. వాళ్ళకంటే మన బ్రతుకే స్వేచ్ఛగా హాయిగా ఉంటుంది. డబ్బుతో దర్పము, దర్జా దొరికించుకోటానికే మన దేవదాసీలు దొరలకు అందచందాలు, ఆట పాటలు ఎరగా ఉంచుతారు. నెల కొక రోజు వచ్చి సంవత్సరానికి సరిపడ్డ గ్రాసం ప్రసాదిస్తారు ప్రభువులు. అంతకుమించి వారివద్దనుండి వాంఛించడం అవివేకం."

"అక్కా....."

"నీ సంగతి నాకు తెలుసమ్మా. తొలి ప్రణయం కలకాలం ఉంటుంది. కాలం గడిచినా అది చెల్లిపోదు. నీ వింకా పసిదానవు. మతిభ్రమణ చెంది వీధుల పాలైన ప్రణయ మూర్తులీ ఊరిలోనే కొందరు ఉన్నారు. చిన్ననాటనుండి మనకు ఈ వాతావరణ మలవాటు చేస్తారు కాబట్టే 'మమత' కంటె 'మాన్యాలే' మన మనసుకు ప్రధానాలు. తొలి రోజుకు, తుది రోజుకు, తొలి విటునకు, మలి విటునకు భేదాలు మనకు తోచవు. 'మనసు'తో నిమిత్తం లేనివాళ్ళం మన మొక్కరమే నని సమాజపు భావన. ఆ సంఘపు టుగ్గుపాల మూసలోని పాఠాలు దేవదాసీల జీవిత గ్రంథాలు."

చూడామణి మాటలు వింటూంటే తన భ్రాంతులు మరీచిక లనిపిస్తున్నది నీలవేణికి. ఎడారిలో బిడారి వర్తకులు వదిలివెళ్ళిన లేకొదమలాగా బావురు మంటున్నది మనసు. అందాన్ని క్రుమ్మరించే కళ్ళు ఆవేదనతో నిండిపోయ్యాయి. క్రోధంతో కొర కొర లాడసాగాయి.

చూడామణి చిన్న శ్రుతితో సూచించింది :

"అమ్మీ! నా మాట నమ్ముతావు కదూ? మీ అమ్మకంటే మిన్నగానే నీవు నా కర్థమయ్యావు. తోచినది తుదిగా చెప్పక తప్పదు. తర్వాత నీ నిర్ణయమే నీ బాగు. రాజు వెయ్యేళ్ళ పూజా రన్నది స్వానుభవం. తాను కంటికి కరువైనా కాంచనం తరగనివ్వరు. ఆ జీవితం వచ్చితే ఇచ్చటే ఉండు. అర్ధనారీశ్వరత్వం ఆ మహారాణికే మృగ్యమైపోయిన వుడు నీవూ, నేనూ కోరడం హాస్యాస్పదం. కాదంటే, తిరిగి విడుతూరులోనే ఆటా పాటా ఆరంభించు. ఒక రకమైన తృప్తి అందులోనూ లేకపోలేదు. ఎంతకీ హృదయాన్ని అదుపులో పెట్టుకోకలిగితే ఏ మలుపైనా మనసుకు సులువే."

పలుహోలు సాగనంపకాలుగా తలపించి భయం కలిగించాయి. ఇకేమి మాట్లాడాలని ప్రయత్నించినా తనచేత కావడంలేదు. జీవితంలో ఓడిపోయినట్లు, పరాభవించబడ్డట్లు, హీనంగా చిత్రించబడి చిదిమివేయబడ్డట్లు, ఎవరో తన కొత్త రక్తనాళాలను నమిలి పిప్పిని ఉమిసినట్లు మనసులో దృశ్యాలు ఏర్పడ్డాయి.

ఒక రోజు తరువాత శ్రీరామభద్రాలయంలో రాణివాసపు స్త్రీలతో రాచ ముచ్చట్లు చర్చించింది నీలవేణి. అంతా విన్నతర్వాత ఆశ్చర్యపోతారన్నది తన నమ్మకం. కాని, కలకాలంగా వచ్చే అలవాటులాగా 'ప్చ్' అన్నదే తుదిగా తనకు దొరికిన సమాధానం. మరునాడు మన్నారుదేవుని సన్నిధిలో చిన్న రాణికి దీనంగా రాళ్ళు కరిగే స్థాయిలో తన గాథ నివేదించుకుంది. ఫలితం పరాభవం. గుండె రాయి చేసికొని మహారాణి రాజగోపాలాంబికను దర్శించింది. "పెనుతుఫానుకు కూకటి వేర్లతో సహా కూలిపోయేది మహా వృక్షం; తుంగపోచ వంగి లేవగలదు—" రాణి తరఫున అరణపు బావడి సమాధానం. 'నీవు అల్పురాలవు, రాణిగారితో పోల్చితే నీ విచార మెంత?' అన్నట్లుగా ఉన్నది. అంతరంగికులనుకున్న రాజకీయ పెద్దలందరిని సహాయ సహకారా లడిగి, సానుభూతిని మాత్రమే ఒడిని గట్టుకొని ఇల్లు చేరింది. రంగాజమ్మను చూడటానికి మన స్సంగీకరించలేదు. తన కోవలోని 'ఈమె'ను సమీపించడం కూడా ఆత్మహత్యా సదృశమే! రహస్యం రచ్చకెక్కింది. ఈ వ్యవహారం ఇందిరా మందిరంలోని రాతి బొమ్మలు కూడ చెప్పుకోసాగాయి. ప్రభువుల పగకు హద్దుల్లేవు. తపించిన అష్టమహిషుల్లో కొందరిని వచ్చించి ఎన్ని సంవత్సరాలయిందో! అయినా ఆ రాచబిడ్డలు పసుపుకు, ప్రభుతను పరిపాలిస్తున్నారు. ఇదెక్కడి భ్రమ? ప్రభువును పదిమందిలో పరాభవిస్తున్నది!

రాజు నిర్ణయ మేదో చేసికొనకముందే నీలవేణి వచ్చినట్లు వర్తమాన మందింది. అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. ఆవతి పాలించి సవినయంగా వచ్చింది. విడీవిడని మొగ్గ; చాలీ చాలని వయస్సు; నెత్తుటి జీరలు కుదురుకుంటున్న పాలబుగ్గలు; తెలిసీ తెలియని జీవిత సత్యం; రోజు రోజుకు చేరవేసుకుంటున్న కొత్త కొత్త అనుభవాలు; ప్రవృత్తి వల్లనైనా వృత్తి చేపట్టలేని కళావతి; ఒకే లక్ష్యంపై లగ్నమైన కంటి చూపు. ఆ మూర్తిని రౌద్రమూర్తియై చూచాడు విజయరాఘవుడు. గజగజ లాడిపోయింది నీలవేణి. కళ్ళు కారుమేఘాల్లాగా వర్షించాయి. రెండు చేతులెత్తి నమస్కరించి స్పృహతప్పి కూలిపోయింది. క మ ప న్నం మె ల గే భటులు ఇంటికి చేర్చారు నీలవేణిని. రాజుగారి అనుభవంలో ఆర్ద్రంలేని వయస్సు. అయినప్పై నెందుకో ఈ భ్రమలు! రాణిగారు జ్ఞానమున్న

రాచభటులు. నెత్తీ నోరూ బాదుకున్నది నాగమణి. తన స్వగతాలు సత్యాలయ్యాయి చూడమని కొర కొర లాడాడు బసవేశ్వరుడు.

మరునాటి ప్రొద్దు గ్రుంకువేళన రాజాగారి రాకను ఎరుక పరిచాడు కాళిభట్టు. కృశించిన నీలవేణి కండ పట్టింది. బంగరు పళ్ళెంలో పాదాలు కడిగి అడుగులకు మడుగు లొత్తింది. అది కూడ ఆలస్యమనుకున్న రాజా అక్కున చేర్చుకుని మక్కువ తీర్చుకున్నాడు. ఒక ఘడియ కాగానే విడిచివెళ్ళుతూ చావు కబురు చల్లగా వివరించాడు.

"నీ ప్రవర్తన మాకు సమ్మతం కాదు. గుట్టును రట్టుచేస్తే రాజధర్మం సహించదు. వెనుక చేరి నిన్నాడించే శక్తు లెవరో మాకు తెలును. నీ బ్రతుక్కు సరిపడ్డంత మా బొక్కసం నుండి మంజూరు చేయించాను. విడుతూరుకే వెళ్ళు."

వింత ధోరణికి విస్తుపోయింది.

"డబ్బే ప్రధానమైతే, మీకొరకు వెచ్చించిన కాలంలో మీ రిస్తున్నంత ధనం గడించక పొయ్యానా, ప్రభూ! నాకు మీరే కావాలి!" కుత్తుకలో కొండంత ప్రాధేయత.

"నా కభ్యంతరంలేదు. కాని, నిత్యమూ నిన్ను మన్నించడం సాగదు. అష్ట మహిషు లున్నారనతం. వచ్చివెళ్ళిన తర్వాత వారమే కావచ్చు; వత్సరమే పట్టవచ్చు. అంతవరకూ ఆగవలసినదే."

"ఆ జీవితానికి అమావాస్యకు భేద మేమిటి, ప్రభూ? నే నది భరించలేను. నా లేత గుండెలు పగిలిపోతాయి."

"అది తెలిసే నిర్ణయించాను, నిన్ని వూరి నుండి పంపించివేయాలని. వాడని పువ్వును విడనాడడం నే నెప్పుడూ చేసి ఎరుగను. నీ మీద నా కింకా మనసున్నది. అయినా తప్పదు. ఇది కూడా నీ మేలుకే. వెళ్ళి నీ బ్రతుకు నీవు బ్రతుకు."

భూమి కంపించింది. ఆకాశం ఉరిమింది. పిడుగులు వర్షించినాయి.


విదిలించి శాలువా భుజంపై విసరుకుని వెళ్ళిపొయ్యాడు రాజా. నిర్జీవ ప్రతిమలా నిలుచుండిపోయింది నీలవేణి. సొంతం విన్నతర్వాత రెండు కన్నీటి బొట్లను చెమర్చి కొనగోటితో గిరివేసింది చూడామణి. బారెడు పొద్దెక్కగానే బోయిలు పల్లకీతో వచ్చి వాకిట నిలిచారు. శోకాలు పెడుతూనే ఇల్లంతా గుల్లచేసింది నాగమణి. ఓడిపోయిన ముఖంతో వాకిట్లోనే వింటున్నాడు బసవేశ్వరుడు. కాని నీలవేణి జాడలేదు. అందరూ వెదికారు ఆయమ్మకొరకు.

కమ్మరి కొలిమి లాగున్న కళ్ళతో, క్రోధం పొంగిపోతున్న ముఖంతో సభమధ్యకు పరుగులు తీసింది నీలవేణి. సభాసదులు ఆశ్చర్యపడగా, రాజా ఉలిక్కి పడ్డాడు. గుక్క తిప్పకుండా ప్రభువు చేసిన పాపాలు కక్కివేసింది. నీతిని, న్యాయాన్ని, ధర్మాన్ని—దానం చేయండని కొంగు పట్టింది. ధర్మజ్ఞులైన సభికులు కళాభిజ్ఞులైన రాజావంక కర్తవ్య మేమిటన్నట్లు ప్రశ్నార్థకాలై నిలిచారు.

నివ్వెరపోయింది నీలవేణి. తప్పు చేసినవాడే తీర్పు చెప్పడమా? ఈ ధర్మం ఎన్ని పాదాల నడిచినా ఆమోదయోగ్యం కాదు.

"ఈమె గూఢచారిణి. చంద్రగిరికి వార్త లందిస్తున్న వారవనిత. మన భటులు పసిగట్టి పొలిమేరలు దాటించుటకు ప్రయత్నించగా, కాకమ్మ కథలతో కొత్త పన్నాగాలతో ఇక్కడికి బయలుదేరింది. ఇంతకుమించి క్షమించడం దేశ క్షేమం దృష్ట్యా మంచిది కాదని మా అభిప్రాయం. ఈమెకు కారాగారశిక్ష విధిస్తున్నాము."

స్వార్థం చేతిలో కీలుబొమ్మ. స్వకార్యసాధనకు, లోకంనుండి అడ్డు తెరలకొరకు పెద్దలకు కూడా చిన్న బుద్ధులు. ఉన్నమాట వినేసరికి ఉక్కిరిబిక్కిరై ఆమె తలపై ఉంచిన అపాదన. బలవంతుడి చేతిలోని బ్రహ్మాస్త్రం. ధర్మాన్ని పాలించే ప్రభువు వేసిన నిష్కృష్టిక శిక్ష. ఆమె దేశద్రోహి. ఏటి మొగదల ఉన్న తోడేలు దిగువన నీరు తాగుతున్న మేకపిల్ల తన నీటిని ఎంగిలి



లంగరు — చిత్రం— రాజు (మద్రాసు.8)

చేసిందన్న కథ! ఆమె పెదవులు మరలా కలియలేదు. ఆశ్చర్యం, ఆక్రందనం మేళవించినాయి. దేవుడు దుష్టులను శిక్షించడు; శిష్టులను రక్షించడు; అందినంతవరకు భక్షించడమే ఎరుగును.

ఆయన చేసిన తప్పిదాలు తంజావూరంతా చాటించారు. జాతీయత కలవారంతా చంక లెగరవేశారు, ఆమె పొందిన శిక్షకు. రాచ వీధుల్లో ఊరేగిస్తున్న దేశ ద్రోహిపై రాళ్ళు పడ్డాయి. దూషణలు కురిశాయి. ఇది కలికాలం. మహాత్ముల అర్థాలను ప్రజ అపార్థం చేసికోబట్టే మాట చెల్లినవారు సత్యానికి సిలువ వేయగలుగుతున్నారు. కాలం దొర్లి, నిజం నిలకడమీద తెలియగానే, నాలుక కొరుక్కుని జనం గతానికి చలించిపోతారు. ఈ కథ నిన్న జరిగింది; నేడు జరుగుతూంది; రేపు జరుగదనే హామీ లేదు.

కారాగారంలో పున్నమి రాత్రులను, పూల సెజ్జలను గూర్చి ఆలోచిస్తుండగనే ఒక పుష్కరం గడిచిపోయింది. శిక్షించిననాటి చీర, రవిక చిరిగి ఎముకల గూటిని బయటవేశాయి. గడ్డి పంజాల మీది పడకవల్ల ఒళ్ళంతా పడులు పడ్డాయి. ఎడమ కాలికి గట్టిన ఇనుప గొలుసు ఒరుసుకొని పుండుపడి చీమూ నెత్తురూ ఉన్నంతవరకు కార సాగినాయి. గాజు బిళ్ళల్లా కనుగ్రుడ్లు, జడలు కట్టిన జుట్టు రూపాన్నే పరిమార్చాయి. అందాల భరిణ నీలవేణికి, ఈ అస్థిపంజరానికి ఎక్కడ పోలిక? కూతురుమీది బెంగతో నిద్రాహారాలు మాని ప్రాణాలు వదిలింది నాగమణి. విడుతూరులో పాడుపడిన మేడను వచ్చిన వెలకు తెగనమ్మి పెనుగొండకు తరలిపొయ్యాడు బసవేశ్వరుడు. కాముకుడు విజయరాఘవుడు వయసుతో నిమిత్త మెరుగక వలపుకత్తెలకు గులామయ్యాడు. నమ్మిన మధుర, చెంజి నాయకులను మోసగించి, ఒక నాట్యకత్తెకొరకు చంద్రగిరి చక్రవర్తికి కుడి భుజమై నిలిచాడు. కన్న కొడుకును కూడ కూళల మాటలు నమ్మి ఖైదు చేశాడు. పాపం పండింది. తన బంగారు పిచ్చుక రంగాజమ్మ తన తండ్రి సంతానమట; తనకు తోబుట్టువట. చేరదీసిన చెలి చెల్లెలై కూర్చుంది. ఛీకొట్టింది తంజావూరి సీమ అంతా. పొంచివున్న శత్రు రాజా అదను జూచి ఈ స్త్రీ లోలుడ్ని ఎదిరించాడు. హోరాహోరిగా సాగిన పోరాటంలో యువరాజా గతించగానే, విజయరాఘవ నాయకుని తల నరికి నత్తునకొద్దీ పీనుగ పెంటల మధ్యకు విసరివేశాడు మధుర నాయక ప్రభువు.

శాపగ్రస్తుని పరమపద సోపానం. అబల ఆవేదనకు ఆహుతి. అన్యాయానికి పరిసమాప్తి.

కొత్త రాజా రాజ్యరమను చేపట్టిన రోజు అందరికీ పండుగ. ఖైదీలకు విమోచనం. శల్యావశిష్టమైన నీలవేణికి కూడ విముక్తి. నలుబది సంవత్సరాల వయో, మనో వృద్ధురాలు. నుడిగాలికి విడివడి, దుడివానకు గలగల్లాడిన ఈ పండుటాకు ఏమూల రాలిపోయిందో తదుపరి, ఎవరి కెరుక! ★